సంక్రాంతి విశిష్ట ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

తెలుగు యూనివర్సిటీ : సంక్రాంతిని పురస్కరించుకుని వివిధ రంగాల్లో సేవ లందిస్తున్న ప్రతిభావంతుల నుంచి సంక్రాంతి విశిష్ట ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సర్వేజనా సుఖినోభవంతు సామాజిక, సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఈ.ఎస్.ఎస్ నారాయణ మాస్టారు శుక్రవారం తెలిపారు. సంగీతం, సాహిత్యం, నృత్యం, విద్య, వైద్యం, క్రీడలు, జ్యోతిష్యం, అర్చక, సామాజిక రంగాల్లో సేవను పరిగణనలోకి తీసుకుంటారని, 10 లోగా వివరాలను తెలియజేస్తూ క్లిప్పింగ్స్ పంపాలన్నారు. ఎంపికైన వారికి జనవరి 19న నగరంలో జరిగే కార్యక్రమంలో అవార్డులు అందజేస్తామన్నారు. వివరాలకు 96523 47207లో సంప్రదించాలని సూచించారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్, జనవరి 3 : చార్మినార్ డివిజన్‌లోని సాలార్‌జంగ్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

అంతరాయం కలిగే ప్రాంతాలు.. నయపూల్, మదీనా, పటేల్ మార్కెట్, బీజీ మార్కెట్, రికాబ్‌జంగ్, పత్తర్‌ఘట్టి, సాలార్‌జంగ్ మ్యూజియం, సిటీ సివిల్ కోర్టు, ఓల్డ్ కమిషనర్ కార్యాలయం, దారుల్ షిఫా, నింబూ మార్కెట్, లక్కడ్‌కోట్ చత్తాబజార్, పురాణి హవేలి, జహ్రా నగర్, మిరాలం మండి, షహరాన్, అలిజా కోట్లా, ఎత్తేబార్‌చౌక్,గురానగల్లీ, కాలికమాన్, పంజేషా ప్రాంతాల్లో అంతరాయం ఏర్పడనుందని తెలిపారు.

అంబర్‌పేట, జనవరి 3 : ట్రీ ట్రిమ్మింగ్, లైన్ స్పిచ్‌లు, డీటీఆర్‌ఏబీ స్పిచ్‌లు, డబుల్ జంపర్స్ రెక్టిఫికేషన్ అండ్ మెయింటెనెన్స్ పనుల కోసం శనివారం రామాలయం (బతుకమ్మ కుంట), నల్లకుంట, సిండికేట్ బ్యాంక్, నరేంద్రపార్క్, రామాలయం పరిసర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని, డీడీ కాలనీ, ఆంధ్రా బ్యాంక్ లైన్, రాంచంద్రయ్య డిగ్రీ కళాశాల, గ్లాసో, హిల్టన్ కేఫ్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ జి.నాగేశ్వర్‌రావు తెలిపారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



అంబర్ పేట బాపు నగర్‌లో సీసీ రోడ్డు ఏర్పాటు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, జనవరి 3 : పెండింగ్ పనులను పూర్తి చేయాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులను ఆదేశించారు. శనివారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి ఈఈ రమేశ్ బాబు, డిప్యూటీ ఈఈ ప్రశాంతి, కార్పొరేటర్లు విజయ్ కుమార్ గౌడ్, బి.పద్మవెంకట్ రెడ్డితో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న తాగునీటి, డ్రైనేజీ పైపులైన్ల పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసేకొని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు కొత్త అభివృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట, గోల్నాక, నల్లకుంట, కాచిగూడ డివిజన్లలో కొత్తగా ప్రతిపాదించిన పనుల నిర్మాణాలకు అంచనావ్యయం సిద్ధం చేయాలన్నారు. పనులు చేపడుతున్న సమయంలో ప్రజలకు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ, తాగునీటి పైపులైన్ల వ్యవస్థను ఆధునీకరించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, తాగునీటి సరఫరాను పరిశీలిస్తూ కలుషితనీటి సమస్య, లో ప్రెషర్ తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారుల అభివృద్ధిపై దృష్టి సారించామని ఎమ్మెల్యే కాలేరు తెలిపారు. అంబర్ పేట డివిజన్ బాపునగర్ లో రూ.18లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు ఏర్పాటు పనులను కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్‌తో కలసి ప్రారంభించారు. తాగునీటి, డ్రైనేజీ, పార్కుల సుందరీకరణ, కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నామన్నారు. డ్రైనేజీ, నీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. బాపునగర్‌లో ఎమ్మెల్యే క్షేత్ర స్థాయిలో పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ యోగ క్షేమాలతో పాటు స్థానిక సమస్యలపై ఆరా తీశారు. డ్రైనేజీ సమస్యతో పాటు వెలుగని వీధి లైట్లు సమస్యలు స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

'కేసీఆర్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారు'

మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణను అభివృద్ధి చేసి, దేశంలోనే అగ్రగామిగా నిలిపారని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం కాచిగూడలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. బీఆర్ఎస్‌ను రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో గెలిపించడానికి ప్రజలు సంసిద్ధులై ఉన్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సునీల్‌బిడ్లాన్, నాగేందర్‌బాబ్జి, బబ్లూసింగ్, అంటో పాల్గొన్నారు.

- కాచిగూడ



పాతనగర బీఆర్ఎస్ నాయకులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం బీఆర్ఎస్ భవన్‌లో ప్రజలు, నాయకులకు అందుబాటులో ఉన్న కేటీఆర్‌ను ఇలియాస్ ఖురేషీ, నాగరాజు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

- చార్మినార్



బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దిలీప్‌కుమార్ ఘనాతే నివాసంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప మహాపడి పూజలో శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనా చారి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్ పూజలు చేశారు. కార్యక్రమంలో నాగరాజు గుప్తా, జగదీశ్, చారి, రమేశ్, అశోక్ గుప్తా పాల్గొన్నారు.

- అబిడ్స్

పర్యావరణాన్ని పరిరక్షించాలి

అబిడ్స్, జనవరి 3 : పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (పీసీసీఎఫ్)లు డోబ్రియాల్, రామలింగం పిలుపునిచ్చారు. సైఫాబాద్‌లోని అరణ్య భవన్‌లో శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు చకిలం రమణయ్య అధ్యక్షతన ఇతర అధికారులు ఏలుసింగ్ మేరు, సువర్ణ, సునీత భగవత్ తో కలిసి ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ టింబర్ మర్చంట్స్ సా మిల్లర్ అండ్ అలైడ్ ఇండస్ట్రీస్ 2025 క్యాలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి గోపికృష్ణ, నాయకులు గోవింద్ పటేల్, తిరుపతి గౌడ్, ప్రదీప్‌రెడ్డి, ఎం.జె. పటేల్ వివిధ జిల్లాల నుంచి సభ్యులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మికి నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గన్‌ఫౌండ్రి మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా దంపతులు మేయర్‌ను ఆమె కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. - అబిడ్స్

మల్లాది అపర్ణ మార్గదర్శకురాలు

తెలుగు యూనివర్సిటీ, జనవరి 3 : ప్రముఖ నటి, రచయిత్రి, దర్శకురాలు, నిర్మాత అపర్ణ మల్లాది శుక్రవారం ఉదయం లాస్ఎంజిల్స్‌లో మృతి చెందడంపై పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య వెల్లండ నిత్యానందరావు, రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు సంతాపం వ్యక్తం చేశారు. హాలీవుడ్, తెలుగు చిత్రపరిశ్రమకు రెండు దశాబ్దాలుగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. అపర్ణ మల్లాది హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంతో సహా వివిధ చలనచిత్ర పాఠశాలలు, విశ్వవిద్యాలయాల్లో స్క్రీన్ రైటింగ్ నేర్పిన చలనచిత్ర విద్యావేత్త అని పేర్కొన్నారు. ఆమె పరిశ్రమలోని యువ రచయితలు, దర్శకులకు మద్దతుగా నిలవడంతో పాటు మార్గదర్శకురాలిగా ఉన్నారన్నారు.

గురువాయురప్ప శ్రీకృష్ణ మందిరం సందర్శన

అంబర్‌పేట,జనవరి 3 : బాగ్ అంబర్‌పేటలోని గురువాయురప్ప శ్రీకృష్ణ మందిరాన్ని జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్(శానిటేషన్)రఘుప్రసాద్, జీహెచ్ఎంసీ డీఎంసీ మారుతీ దివాకర్, ఏఎంఓహెచ్ హేమలత శుక్రవారం సందర్శించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న పారిశుధ్యం విషయంలో ఆలయ కమిటీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, వాహనాలను ఎక్కడ పడితే అక్కడే పార్క్ చేయడంతో ఇబ్బందులు ఎదురువుతున్నాయని పేర్కొన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని, చెత్త బుట్టలను ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులు ఆలయ కమిటీని కోరారు.

గోల్కొండ కోటలో ఆర్మీ ఆధ్వర్యంలో ఆయుధాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. గోల్కొండ పోలీస్‌స్టేషన్ మైత్రి, పీస్ కమిటీ సభ్యులు మిలిటరీ అధికారులతో కలిసి శుక్రవారం సందర్శించారు. మైత్రి, పీస్ కమిటీ సభ్యులు జైనుల్లాబెదిన్ ఆబేద్, అక్బర్, ఖైరుద్దీన్ పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగాలపై సీఎం రేవంత్‌రెడ్డి శ్వేత పత్రం విడుదల చేసి, నిజాయితీని నిరూపించుకోవాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నింబోలిఅడ్డాలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను సీఎం రేవంత్‌రెడ్డి గాలికి వదిలిపెట్టడారని మండిపడ్డాడు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లనురూ.5 వేల నుంచి రూ.20 వేల వరకు పెంచాలని, విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలని పేర్కొన్నారు. మూసీ సుందరీకరణ కాదు.. విద్యార్థుల భవిష్యత్‌ను సుందరీకరణ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. కార్యక్రమంలో భూషణ్, ప్రదీప్ గౌడ్, కిశోర్ పాల్గొన్నారు.

- కాచిగూడ

ఇందిరాపార్కుకు తరలిన బీసీకులాల నాయకులు

మెహిదీపట్నం, జనవరి 3 : బీసీ రిజర్వేషన్ల ఖరారుపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోడూరి శ్రీధర్ సాగర్ ఆధ్వర్యంలో బీసీ కులాల నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. శ్రీధర్‌సాగర్ మాట్లాడుతూ.. బీసీ కులాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

అబిడ్స్ : దేశంలో కుస్తీ పోటీలకు ప్రాధాన్యత ఉందని బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు పేర్కొన్నారు. ధూల్‌పేట్‌లోని కుడా మినీస్టేడియంలో వీర్ లోధేశ్వర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ పోటీలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. మల్ల యోధులను ప్రోత్సహించాలనే సంకల్పంతో వీర్ లోధేశ్వర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మహేశ్‌సింగ్ శివ, నరేశ్, హెచ్ పర్వేష్‌సింగ్ పహిల్వాన్, కమలేశ్ సింగ్ పహిల్వాన్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు.. మరిన్ని సౌకర్యాలు

రవీంద్రభారతి : క్రీడాకారులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనరెడ్డి అన్నారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూఏఎస్ఏ క్రికెట్ బోర్డ్ చైర్మన్ వేణురెడ్డి సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. యుఎస్ఏ క్రికెట్ బోర్డు చైర్మన్ వేణురెడ్డిని స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వరరెడ్డి, చైర్మన్ శివసేనరెడ్డి సన్మానించారు. ఈశ్వర్‌రెడ్డి, రాంరెడ్డి, బాసిరెడ్డి, టీఎన్‌జీఓ ప్రధాన కార్యదర్శి ముజీబ్, ఎంఎస్ హుసేనీ, నటుడు శ్రీధర్ పాల్గొన్నారు.

సావిత్రీబాయి చిరస్మరణీయురాలు

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

చార్మినార్ : బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని బీఆర్ఎస్ నాయకుడు రాధాకృష్ణ ఆరోపించారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద నాయకులతో కలిసి సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. కామారెడ్డిలో నిర్వహించిన బీసీ సభలో పలు నిర్ణయాలను ఆమోదిస్తూ తీర్మాణం చేసిన బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేసి డిక్లరేషన్ తీర్మానాలను అమలు చేయాలన్నారు. ఇందిరాపార్క్ వద్ద కవిత ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన మహాధర్నాకు తరలివెళ్లారు.

రవీంద్రభారతి : సామాజిక సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే జయంతిని అఖిల భారత ఓబీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఓబీసీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం చైర్మన్, సంఘ సేవకుడు ఆళ్ల రామకృష్ణకు తెలంగాణ బీసీ కమిషన్ మెంబర్ ఆర్.బాలలక్ష్మి, తెలంగాణ సాంస్కృతిక సారథి గుమ్మడి వెన్నెల, ఎం.బాలలత ,ఐఏఎస్ రి. అధికారి చిరంజీవులు, ప్రొ. కాశీం సావిత్రీ బాయి పూలే అవార్డును బహుకరించారు. కార్యక్రమంలో పరుశురామ్, అఖిలభారత ఓబీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్‌కుమార్, మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఉత్తమ ఉపాధ్యాయ, అధ్యాపక అవార్డులను ప్రదానం చేశారు. ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ , బద్రుక కళాశాల నారాయణగూడ కామర్స్ లెక్చరర్ డాక్టర్ స్నేహిత శ్రీవాస్తవ, బీవీఆర్ ఉమెన్స్ కాలేజీ మ్యాథమెటిక్స్ సిద్ధార్థ డిపార్ట్‌మెంట్ శ్వేతా శ్రీవాస్తవకు ఉత్తమ ఉపాధ్యాయ అవారుతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రొ.చేతన్ శ్రీవాస్తవ, టీపీఎల్‌టీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

- రవీంద్రభారతి



రవీంద్రభారతిలో సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు పరమేశ్వరిగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాచాల యుగంధర్‌గౌడ్ హాజరై సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రామూర్తిగౌడ్, మీనగ గోపి, బడేసాబ్, కల్పన దత్త, తిరుపతయ్యాదవ్, వివిగౌడ్, రాఘవేందర్ పాల్గొన్నారు.

- రవీంద్రభారతి

సావిత్రీబాయి జయంతి ఉత్సవాలు మంగళ్‌హాట్ డివిజన్ పరిధిలోని గుఫానగర్‌లో జరిగాయి. సావిత్రిబాయి మహిళా సంఘటన్ అధ్యక్షురాలు ఎన్.మహానంద ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

- అబిడ్స్

కాచిగూడ : సావిత్రీబాయి జయంతిని కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళా అధ్యాపకులను సన్మాంచారు. అధ్యాపకులు శ్రీనివాసరావు, వి.ప్రసాద్‌రావు, రామ్మోహన్, అనిల్‌రెడ్డి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.లక్ష్మయ్య గంగపుత్ర, సురేశ్, మేఘమాల, బాలమణి, రజని పాల్గొన్నారు.

సప్తగిరి కాలనీలో రాష్ట్రీయ నారీ సమాజ్ ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ , సీఎల్ విజయా రాజం ముఖ్యఅతిథులుగా విచ్చేసి సావిత్రిబాయి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. - మెహిదీపట్నం

అంబర్‌పేట : సావిత్రీబాయి జయంతిని కేవీపీఎస్ ఆధ్వర్యంలో బాగ్ అంబర్‌పేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో స్కైలాబ్ బాబు, ఎం.మహేందర్, సుబ్బారావు, నాగేందర్, సాయి, గణేశ్, సూర్యకళ పాల్గొన్నారు.

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, (నమస్తే తెలంగాణ) : సావిత్రీబాయి అశయాలని విద్యార్థినులు అనుసరించాలని హైదరాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావీద్ పాషా స్పష్టం చేశారు. విజయనగర్‌కాలనీలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయుల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. హెచ్ఎం షేక్ మహ్మద్ సలీం, ఉపాధ్యాయులు మహ్మద్ నజీరుద్దున్, వీబీ సరితాబాయి, వలంటీర్లు మాజీదుద్దీన్, రజాక్ పాల్గొన్నారు.

అభినయవాణి నృత్యనికేతన్ ద స్కూల్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ ఆధ్వర్యంలో నృత్య గురువు చావలి బాలత్రిపురసుందరి పర్యవేక్షణలో యల్లాప్రగడ సిస్టర్స్ డాక్టర్ వైష్ణవి, డాక్టర్ కీర్తన ప్రదర్శన ఇచ్చారు. తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో సిలికానాం ధ్ర విశ్వవిద్యాలయం కూచిపూడి నృత్య విభాగం ప్రొ. సుమిత్ర వేలూరి, నృత్య గురువు వైదేహి పాల్గొన్నారు.

- తెలుగు యూనివర్సిటీ

టోలీచౌకిలో ఫుట్‌పాత్‌పై భవన నిర్మాణ సామగ్రిని తొలగింపు పనులను పరిశీలిస్తున్న గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి, టౌన్‌ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ ప్రకాశ్, లంగర్‌హౌస్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య

- మెహిదీపట్నం

PUBLIC NOTICE

The general public are hereby informed that Mrs. M. Vijay Lakshmi W/o. M. Krishna is proposing to mortgage the below mentioned property in favor of my client HDFC Bank Ltd.. having one of its office at Banjara Hills, Hyderabad, in order to avail a loan facility. That the said mortgager represented that he had lost the one of the original link documents No. 1276/1985 pertaining to the said property. He further represented that the where abouts of the said original document is not yet traced and thus not in a position to give the custody in favour of my client. If anybody has any claim, right, title, interest or objections whatsoever in respect of the said property may contact the undersigned in the below mentioned address with all relevant documents within 7 days from the date of publication of this notice. In case, no objections are received my client will proceed further and accept the mortgage. The claims thereafter if any shall not be entertained.

SCHEDULE OF PROPERTY

All that the Residential House bearing MCH. No.11-1-889/5/D/1, admeasuring 150.0 Sq.yds or 125.4 Sq. mtrs, situated at Afzal Sagar, Mallepally, Hyderabad and bounded by:- North: Neighbours Property, South: 10' wide road, East: Neighbours property, West: Neighbours property.

Sd/- **K. RAJA GOPAL REDDY**
& Associate Advocates.
Flat No. 105, Sai Swaroop Apartments, Lane beside to Hotel Central Park Hyderaguda, Hyderabad -29
Ph: 040-23210728, 9866313940